విశాలాంధ్ర ప్రాంతీయం
గుంటూరు, బాపట్ల, పల్నాడు

‘ఉక్కు’ను కాపాడుకుందాం: ఏఐటీయూసీ

విశాలాంధ్ర, వినుకొండ: రాష్ట్రంలో ఉన్న ఏకైక భారీ పరిశ్రమ విశాఖ ఉక్కును కాపాడుకోవాలని, బీజేపీ ప్రైవేటీకరణ విధానాలను వ్యతిరేకించాలని ఏఐటియుసి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు అన్నారు. శివయ్య స్తూపం వద్ద ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వాల్‌పోస్టర్లను బుధవారం విడుదల చేశారు. పరిశ్రమను ప్రైవేటు వ్యక్తులకు కేంద్ర ప్రభుత్వం కారు చౌకగా అమ్మ చూపుతున్నదని దీనిని ప్రజలందరూ నిరసిస్తున్నప్పటికీ కేంద్రం తన మొండి పట్టుదలతో అమ్మే ప్రయత్నం చేస్తుందని దీన్ని నిలువరించడం కోసం ఈ నెల 23, 24 తేదీల్లో రెవెన్యూ డివిజనల్ కార్యాలయాల వద్ద నిరసన దీక్షలు, 25న కలెక్టర్ ఆఫీసుల ఎదుట నిరసనలు చేపట్టాలని ఏఐటీయుసి రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఉద్యోగులకు కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేస్తే లక్షలాదిమంది నిరుద్యోగులుగా రోడ్డున పడే ప్రమాదం ఉన్నదని అన్నారు. ట్రేడ్ యూనియన్ నాయకులు బూదాల సాగర్, పవన్ కుమార్, పిన్నబోయిన వెంకటేశ్వర్లు,ఆర్. వందనం, కె. మల్లికార్జున, పి. వెంకటేశ్వర్లు, భాస్కరు, పి. యేసు, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మున్సిపల్ ఉపాధ్యాయు లకు పదోన్నతులకై షెడ్యూల్ విడుదల చేయాలని ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి పోటు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపల్ పాఠశాలల్లో నవంబర్ 2021లో పదోన్నతులు ఇచ్చారని, ఇప్పటివరకు మళ్లీ పదోన్నతులు ఇవ్వకపోవడం వల్ల అనేక ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్ట్ టీచర్స్ లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. మున్సిపల్ పాఠశాలలను విద్యాశాఖలో విలీనం చేసినందున ఇంకా జాప్యం లేకుండా కార్పొరేషన్, మున్సిపల్ ఉపాధ్యాయులకి ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేయాలని కోరారు. డీఎస్సీ ఆలస్యమయ్యే పరిస్థితుల్లో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ఎస్టీయూ జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య, పట్టణ అధ్యక్షులు మేకల కోటేశ్వరరావు, కార్యదర్శి షేక్ జమీర్ భాష, పట్టణ కార్యవర్గ సభ్యులు ఐ.అంకమ్మ రావు, పి.సాగర్ బాబు, కె.ఏడుకొండలు, ఎం.వెంకటస్వామి, టి.రాజేష్, ఎం.రామాంజనేయులు పాల్గొన్నారు.

జగన్ హయాంలోనే ముస్లింలకు గుర్తింపు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలోనే ముస్లింలకు గుర్తింపు వచ్చిందని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి అన్నారు. తాము ఈ స్థాయికి చేరుకోవడం వెనుక అన్ని వర్గాల అండదండలతో పాటు ముస్లిం మైనారిటీల సహకారం కూడా ఉన్నట్లు తెలిపారు. సమస్యలు పరిష్కరించి వారి రుణం తీర్చుకునేందుకే ఈనెల 22వ తేదీన ముస్లిం సమాజ్ ములాఖాతీ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. బృందావన్‌గార్డెన్స్‌లోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో బుధవారం ముస్లిం మత పెద్దల సమావేశం జరిగింది. పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని ముస్లిం మత పెద్దలంతా ములాఖాతీ ముఖ్య ఉద్దేశ్యంపై సమగ్రంగా చర్చించారు. అనంతరం అప్పిరెడ్డి మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చిన తొలినాళ్ళ నుంచి తమ పార్టీకి, తమకు అండగా నిలిచిన అన్ని వర్గాల వారి అభ్యున్నతికై చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు చెప్పారు. ముస్లిం మత పెద్దలు హాఫీజ్ అబ్బాస్, హాఫీజ్ ఇర్షాద్, హాఫీజ్ సల్మాన్, హాఫీజ్ అయూబ్, మౌలానా అబ్దుల్ రెహ్మాన్, ప్రభుత్వ క్వాజీ హాఫీజ్ ఉస్మాన్ సిద్దిఖీ, కార్పొరేటర్లు మార్కెట్‌బాబు, షేక్ రోషన్, మౌలానా అబుల్ కలాం ఆజాద్ షాదీఖానా చైర్మన్ షేక్ ఫరియాజ్, డాక్టర్ వై.షేక్ తదితరులు పాల్గొన్నారు.

పాకిస్తాన్... తమ వైఖరి తెలపాలి
ముస్లిం ఏజేసీ అధ్యక్షులు ఎండీ కలీమ్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : భారత్‌తో శాంతిని కోరుకుంటున్నాం అంటూ అరబిక్ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ శాంతికాముక భారత దేశంతో కలిసి పని చేయాలని భావించే ముందు ఇటీవల జరిగిన ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సమావేశంలో భారత్‌పై, భారత ప్రధానిపై పాక్ విదేశాంగ మంత్రులు చేసిన అనుచిత వ్యాఖ్యలపై పాకిస్తాన్ ముందు తమ వైఖరి తెలపాలని ముస్లిం యునైటెడ్ ఫ్రంట్, ముస్లిం జేఏసీ అధ్యక్షులు ఎండి కలీమ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో అనేకసార్లు భారత్‌చే గుణపాఠం నేర్చుకున్న పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్, సరిహద్దుల్లో కాల్పుల విరమణపై చేసుకున్న ఒప్పందాలను ఉల్లంఘించి మరలా శాంతి చర్చల కోసం పిలుపునివ్వటం అర్థరహితమని ఎండీ కలీమ్ దుయ్యబట్టారు. భారత ప్రభుత్వం, భారత ప్రధాని పాక్ ప్రధాని వ్యాఖ్యలు పట్ల తీసుకునే ఎటువంటి నిర్ణయమైనా తామంత స్వాగతిస్తామని వెల్లడించారు. ఇప్పటికైన పాకిస్తాన్ నిజాయితీగా మెలగాలని హితవు పలికారు.

సివిల్ సర్జన్ బ్యాక్టీరియాలజిస్ట్ పోస్ట్ భర్తీ



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఎంతోకాలంగా ఇన్‌ఛార్జ్ పాలన నడుస్తున్న గుంటూరు రీజినల్ లేబరేటరీకి పూర్తిస్థాయి సివిల్ సర్జన్ బ్యాక్టీరియాలజిస్ట్‌గా డాక్టర్ కె.విజయలక్ష్మిని ప్రభుత్వం నియమించిందని గతంలో డాక్టర్ కె.విజయలక్ష్మి విశాఖపట్నం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారిగా విధులు నిర్వహించారు. దీంతో గుంటూరు రీజనల్ ల్యాబొరేటరీలో బాధ్యతలు చేపట్టిన డాక్టర్ విజయలక్ష్మిని ఆంధ్ర ప్రదేశ్ ఐపిఎం ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వినుకొండ రాజారావు, ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు వేమవరపు శివకుమార్, కె. వాణి, అఖిల్, కె. రామకోటేశ్వరరెడ్డి, వీఎస్ కళ్యాణి, నన్నపనేని భాస్కరరావు, వి.సోమశేఖర్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

రాజసుందర బాబుపై కేసు తొలగించాలి



విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: పెదగొట్టిపాడు సాంఘిక బహిష్కరణ కేసులో బాధితుల పక్షాన నిలబడి న్యాయం కోసం పోరాటం చేస్తున్న సామాజికవేత్త డాక్టర్ గొళ్ళమూడి రాజ సుందర బాబు పై పోలీసులు నమోదు చేసిన అక్రమ కేసును వెంటనే తొలగించాలని బాధితులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ ఎదురుగా నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018 జనవరిలో పెదగొట్టిపాడు సాంఘిక బహిష్కరణకు సంబంధించిన కేసులో నాలుగు సంవత్సరాల నుండి జొన్నలగడ్డ జైభాగ్యమ్మ బాధితుల తరఫున న్యాయం చేస్తామని బాధితును తప్పు దారి పట్టిస్తూ బాధితులకు అన్యాయం చేస్తున్న సందర్భంలో బాధితులు రాజ సుందర బాబును సంప్రదించినట్లు తెలిపారు. న్యాయం చేయటం కోసమే రాజసుందరబాబు బాధితుల పక్షాన నిలబడ్డాడు తప్ప వారి నుండి ఎటువంటి డబ్బులు వసూలు చేయడం కానీ డబ్బులు ఆశించడం కానీ జరగలేదన్నారు. అక్రమంగా బనాయించిన కేసును వెంటనే తొలగించి తప్పుడు కేసు నమోదు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బెజ్జం రత్న మేరీ, బత్తుల జ్యోతి, బేతపూడి భారతి, మార్తమ్మ, రోజుమేరీ, కొచ్చర్ల భారతమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లు నిర్మించకుంటే రద్దుచేస్తామనడం దుర్మార్గం

రూ.1.80 లక్షలతో పునాదులే దాటలేదు
సీపీఐ పోరుబాటలో లబ్ధిదారుల సంతకాల సేకరణ

విశాలాంధ్ర, వినుకొండ: జగనన్న కాలనీ లబ్ధిదారులకు రూ.5 లక్షలు ఇవ్వాల్సిందేనని, అంతవరకు పోరాడుతామని సీపీఐ పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము అన్నారు. పట్టణంలోని 13వ వార్డులో బుధవారం నిర్వహించిన సీపీఐ పోరుబాటలో పాల్గొన్న ఆయన ఇంటింటికి తిరుగుతూ లబ్ధిదారుల సంతకాలు సేకరించారు. కరపత్రాలనూ పంపిణీ చేశారు.

పెదకాకాని

చిలకలూరిపేట

పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వడం సముచితమైన నిర్ణయమేనని, కానీ రూ.1.80 లక్షలు మాత్రమే ఇచ్చి గృహ నిర్మాణము లబ్ధిదారుడే చేసుకోవాలని చెప్పడం విడ్డూరంగా ఉన్నదని ఆయన అన్నారు. నిరుపేదలందరికీ పట్టణాలలో రెండు సెంట్లు స్థలం, గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు స్థలం ఇచ్చి పూర్తి గృహ నిర్మాణం ప్రభుత్వమే చేపట్టాలని విజ్ఞప్తి చేసినప్పటికిని పెడచెవిన పెట్టిందన్నారు. రాష్ట్రం మొత్తం 30 లక్షల మందికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తూ మొదటి విడత 15 లక్షల గృహాలు నిర్మిస్తామని చెప్పింది అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు దాటిపోయింది కానీ ఇంతవరకూ 10 శాతం పనులు కూడా పూర్తి కాలేదని విమర్శించారు. పునాదుల వరకే ఇళ్ల నిర్మాణం జరిపి డబ్బు లేక ఆందోళనతో ఉన్నారని, అధికారులు మాత్రం పూర్తి ఇంటి నిర్మాణం చేపట్టకపోతే స్థలం వెనక్కు తీసుకుంటామని లబ్ధిదారులను బెదిరించడం దుర్మార్గమని అన్నారు.

గత ప్రభుత్వంలో టిడ్కో ఇళ్లకు వేలాది రూపాయలు డిపాజిట్ల రూపంలో కట్టి ఉన్నారని, తాను అధికారంలోకి వస్తే టిడ్కో ఇళ్లను ఉచితంగా ఇస్తానని జగన్ ప్రకటించి ఉన్నారని, అధికారంలోకి వచ్చి మూడేళ్లైనా కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో ఇళ్ళు ధ్వంసమైపోతున్నా చూస్తూ ఉన్నారని ఇది అన్యాయమని అన్నారు. డిపాజిట్ దారులందరికీ వెంటనే పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సీపీఐ 13వ వార్డు నాయకులు చీరాల అంజయ్య, కె. మల్లికార్జునరావు, పొట్లూరు వెంకటేశ్వర్లు, రామారావు, అంజమ్మ, రవణమ్మ, వెంకటేశ్వర్లు, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆకాశాన బిల్డింగ్ మెటీరియల్ ధరలు

విశాలాంధ్ర-దాచేపల్లి : జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక జగనన్న కాలనీలో ఇళ్ళ నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇనుము, ఇసుక, సిమెంట్, ఇటుకలు ధరలు విపరీతంగా పెరిగాయని, ప్రభుత్వం ఇచ్చే రూ.1.80 లక్షలు సరిపోవడం లేదని, రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, షేక్ గాలీషా, కలుకోరి వెంకటేశ్వర్లు, రామయ్య, ఎస్.సైదులు, కోల్లూరి ఏడుకొండలు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లను స్వాధీనం చేయండి

విశాలాంధ్ర-పెదకాకాని : జగనన్న గృహాలకు రూ.5 లక్షలు ఇచ్చి, టిడ్కో ఇళ్లను వెంటనే పంపిణీ చేయాలని మండల కేంద్రమైన పెదకాకాని సీపీఐ కార్యాలయంలో బుధవారం పోరుబాట వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. వెనిగండ్ల గ్రామ కార్యదర్శి బుల్ల బాబురావు అధ్యక్షత న జరిగిన సభలో పొన్నూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ జగనన్న ఇళ్ల లబ్ధిదారులకు రూ.5 లక్షలు ఇవ్వాలని, 90 శాతం పూర్తి చేసిన టిడ్కో ఇళ్లను మిగతా 10 శాతం పూర్తి చేసి వెంటనే లబ్ధిదారులకు పంపిణీ చేయాలన్నారు.ఈ నెల 30వ తేదీ వరకు పోరాట కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఫిబ్రవరి 6న కలెక్టరేట్ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించి 22న చలో విజయవాడ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని చెప్పారు. మహిళా సమైక్య కార్యదర్శి రెంటాల కుమారి, ఆర్.శ్రీనివాసరావు, గోపి, సుబ్బారావు, బి.వీరయ్య, ఆర్.మోజేష్ బాబు, సీహెచ్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వినుకొండ

దాచేపల్లి

చిలకలూరిపేట...

విశాలాంధ్ర-చిలకలూరిపేట : జగనన్న ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని, టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు తక్షణం స్వాధీనం చేయాలని కోరుతూ సీపీఐ పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఆ పార్టీ ఏరియా కార్యదర్శి నాగభైరు రామసుబ్బాయమ్మ పేర్కొన్నారు. సీపీఐ కార్యాలయంలోనాయకులతో కలసి బుధవారం పోరుబాట గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిమెంట్, స్టీలు, ఇటుకలు, ఇసుక, కంకర, కిటికీలు, తలుపులు తదితర నిర్మాణ సామగ్రి ధరలు పెరిగిన నేపథ్యంలో కేటాయించిన వ్యయం రూ.1.80 లక్షలు సరిపోవడం లేదన్నారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబురావు, ఏఐటీయూసీ ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు పేలూరి రామారావు, దాసరి వరహాలు, ఏపీ మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, సమాఖ్య పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు లలితకుమారి, శివలీల, చౌటుపల్లి నాగేశ్వరరావు, బొంతా భగత్‌సింగ్, తన్నీరు వెంకటేశ్వర్లు, గాత్రం నాగయ్య, గాత్రం స్టాలిన్, బొంతా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

‘శారద సర్వీస్’ మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర, తెనాలి : శారద సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం 10వ వార్డు సచివాలయ ప్రాంగణంలో క్యాన్సర్స్‌పై మెడికల్ క్యాంపు నిర్వహించారు. శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ క్యాంపును ప్రారంభి మాట్లాడుతూ శారద సర్వీస్ సొసైటీ పేదలకు వైద్య సహాయం అందించడం అభినందనీయం అన్నారు. భవిష్యత్‌లో మరిన్ని వైద్య సహాయసహకారాలు అందించాలని ఆకాంక్షించారు. డాక్టర్ శారద మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి మహా ప్రమాదకరమైందని ఆ వ్యాధిని ప్రారంభంలోనే గుర్తించి తగిన వైద్యం చేయించుకోవాలని, తద్వారా క్యాన్సర్ వ్యాధిని తరిమికొట్టొచ్చని చెప్పారు.

శకపురుషుని శతజయంతి...

విశాలాంధ్ర, తెనాలి : శకపురుషుని శతజయంతి మహోత్సవాల సందర్భంగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం తెనాలి పెమ్మసాని థియేటర్‌లో ఉమ్మడికుటుంబం సినిమా ప్రదర్శించారు. ప్రముఖ కిలార్‌నెట్ విద్వాంసులు సజ్జ లక్ష్మీనారాయణను కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కొర్రపాటి శ్రీనివాస్, పెమ్మసాని పోతురాజు, అయినాల మల్లేశ్వరరావు, భవాని, మేడిద శ్యాంకుమార్, మోదుకూరువెంకయ్య, దప్పు రవి, పిల్లి రాజారావు పాల్గొన్నారు.

రీసర్వేకు రైతులంతా సహకరించాలి

విశాలాంధ్ర-శావల్యాపురం : భూవివాదాల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రీసర్వే ప్రక్రియకు రైతులంతా స్వచ్ఛందంగా సహకరించాలని తహశీల్దార్ షేక్ జాన్ సైదులు అన్నారు. మండలంలోని వేల్పూరు రెవెన్యూ పరిధిలో జరుగుతున్న రీసర్వే పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వేల్పూరు రెవెన్యూ పరిధిలో మొత్తం 5447.97 ఎకరాల విస్తీర్ణం ఉండగా 3 వేల ఎకరాల్లో గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తయిందని తెలిపారు. రీసర్వే పనులు జరుగుతున్న సమయంలో ఆయా పొలాల రైతులు విలేజ్ సర్వేయర్లకు అందుబాటులో ఉండాలని, ఏదైనా కొద్దిపాటి జాప్యం జరిగితే రైతులు సంయమనం పాటించాలే గానీ అక్కడి నుంచి వెళ్లిపోతే పనులకు ఆటంకం ఏర్పడుతుందని, పొలం గట్లు ఖరారు చేసే వరకు రైతులంతా రీసర్వేకి సహకరించాలని కోరారు. ఆయన వెంట మండల డిప్యూటీ సర్వేయర్ తుంగా శ్రీనివాసరావు, వీఆర్వో శ్రీనివాసరావు, లక్ష్మీ, విలేజ్ సర్వేయర్లు నరసింహ సూరి, జవహర్ నాయక్, రైతులు పాల్గొన్నారు.

మెగా కంటి వైద్య శిబిరం



విశాలాంధ్ర-పిడుగురాళ్ళ : క్యూబ్ రూట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిడుగురాళ్ల మండలంలోని తుమ్మలచేరువు టోల్ గేట్ వద్ద బుధవారం మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయటం జరిగింది. జాతీయ భద్రతా వారోత్సవాల సందర్భంగా ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు హైవే ప్రాజెక్ మేనేజర్ ప్రసాద్ తెలిపారు. ఈ శిబిరంలో సుమారు 150 మంది వాహనదారులు, గ్రామస్తులు వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగిందని అన్నారు. వీరిలో 30 మందికి కంటిలో శుక్లం శస్త్రచికిత్స అవసరమని నిర్ధారించి వారికి ఉచితంగా చికిత్స చేయబడునని తెలిపారు. మిగిలిన వారికి ఉచితంగా కంటి చుక్కలు, మందులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నామ్ ప్రాజెక్టు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా శంకర్ రెడ్డి



విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి 2024 ఎన్నికలలో అఖండ మెజార్టీని సాధించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాల్సినదిగా కేంద్ర మాజీ మంత్రి, పీసీసీ అధికార ప్రతినిధి జేడీ శీలం అన్నారు. బుధవారం బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం నూతనంగా బాపట్ల మండల పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన జి.శంకర్ రెడ్డిని అభినందించి పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయవలసిందిగా సూచించారు. ఈ సందర్భంగా శంకర్ రెడ్డిని అభినందిస్తూ పార్టీలోని కార్యకర్తలు, నాయకులు ప్రతిఒక్కరూ కూడా క్షేత్రస్థాయిలో పనిచేసి పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావాల్సిందిగా కోరారు. గంట అంజి బాబు, ధోనిపూడి దేవరాజ్, సేలం సాగర్, ఎస్వీఆర్ కుమార్, బక్క రోశయ్య, ధోనిపూడి రవిబాబు, పటాన్ రాజేష్ పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: పునర్విభజన తర్వాత ఏర్పడిన గుంటూరు జిల్లాలో మొదటిసారిగా జరుగుతన్న గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేలా అన్ని శాఖలు సమన్వయంతో పటిష్ట ప్రణాళికతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని ఎస్ఆర్ శంకరన్ హాలులో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు, జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంపై కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ రాజకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలసి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ గ్రౌండ్స్‌లో శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ప్రశంసా పత్రాల అందించటం, ప్రభుత్వ శాఖల స్టాల్స్ ఏర్పాటు సంబంధిత అంశాలకు సంబంధించిన ఏర్పాట్లును అధికారులు పకడ్బందీగా చేపట్టాలన్నారు. ప్రభుత్వ శాఖలలో అమలు జరుగుతున్న పథకాలను ప్రతిబింబిచేలా మంచి కాన్సెప్ట్‌తో శకటాలను రూపొందించాలని సూచించారు. ప్రజల సందర్శనార్థం నగరంలోని ప్రదాన రహదారులలో శకటాల ర్యాలీ నిర్వహించేలా రూట్ మ్యాప్ సిద్ధం చేయాలన్నారు. ప్రశంసా ప్రతాలకు సిఫార్సు చేస్తున్న వారి పేర్లు అన్ని శాఖలు ఈ నెల 22 నాటికి కలెక్టరేట్‌కు అందించాలన్నారు. 25న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ కేంద్రాల్లో, మండల కేంద్రాలు, పోలీంగ్ బూత్ స్థాయిలోను ఓటర్లతో ప్రత్యేక కార్యక్రమాలను ఈఆర్వోలు, ఏఈఆర్వోలు నిర్వహించాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖరరావు, జిల్లా పరిషత్ సీఈవో కె శ్రీనివాసరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బాస్కర నాయుడు, జిల్లా విద్యాశాఖ అధికారిణి శైలజ, డీపీవో కేశవరెడ్డి పాల్గొన్నారు.

ఏపీ జీఈఏ డైరీ ఆవిష్కరణ



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కలెక్టరేట్ కాంపౌండ్ నందు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఏ)డైరీ, కం హ్యాండ్ బుక్‌ను గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ హ్యాండ్ బుక్, కం డైరీ ఉద్యోగులకు, పెన్షనర్లకు, గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులకు తగు ప్రయోజనం చేకూర్చే విధంగా ఉన్నాయన్నారు. ఏపీ జీఈఏ జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా, జిల్లా కార్యదర్శి కెవిఎస్ శివారెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ కరీముల్లా షాఖాదరి, నగర శాఖ అధ్యక్షులు వై.నాగేశ్వరరావు, నగరశాఖ కార్యదర్శి కె.సాంబశివరెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు ఎల్.పద్మావతి , లక్ష్మీ సామ్రాజ్యం, పద్మజ, జిల్లా ట్రెజరర్ ఎస్ఎస్ఎన్ ప్రసాద్, మంగా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

హీరో కిరణ్ హల్‌చల్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ‘వినరో భాగ్యము విష్ణు కథ’ చిత్రం ప్రమోషన్స్‌లో భాగంగా బుధవారం గుంటూరు నగరానికి వచ్చిన హీరో కిరణ్ అబ్బవరంకు అభిమానులు ఘన స్వాగతం పలికారు. స్థానిక భాస్కర్ థియేటర్లో హీరో అభిమానులతో కలిసి సందడి చేశారు. ఈ నేపథ్యంలో సినిమా మధ్యలో ప్రేక్షకులను కలిసి ఆయన హల్చల్ చేశారు. వినరో భాగ్యము విష్ణు కథ చిత్రం అన్ని వర్గాల వారిని ఆకట్టుకుంటుందని తెలిపారు. శివరాత్రి పర్వదినం రోజున విడుదలయ్యే ఈ చిత్రాన్ని తెలుగు పేక్షకులు ఆదరించాలని కోరారు. వరుస విజయాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న యంగ్ హీరో కిరణ్ అబ్బవరం హీరోగా, హీరోయిన్‌గా కశ్మీర పర్దేశీ నటిస్తోంది. తిరుమల తిరుపతి నేపథ్యంలో తెరకెక్కుతోన్న ‘వినరో భాగ్యము విష్ణుకథ’ సినిమాతో మురళి కిషోర్ దర్శకుడిగా తెలుగు ఇండస్ట్రీకి పరిచయం అవుతున్నారు. మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ జీఏ2 పిక్చర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతోన్న సినిమా ఇది. సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ బన్నీ వాసు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

బండ్లమ్మ ఆలయ భూమి సర్వే

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : చందోలు బండ్లమ్మ దేవస్థానం భూమిని బుధవారం సర్వే చేశారు. స్థలం ఆక్రమించిన వారిపై ఎండోమెంట్ ట్రిబ్యునల్ కోర్టులో15 కేసులు ఫైల్ చేయగా వాటి విచారణ సందర్భంగా కోర్టు మధ్యంతర ఉత్తర్వులు వెలువడడంతో సర్వేనెంబర్ 274/2 లో గల 0.79 సెంట్లు భూమి వాస్తవాలను నిర్ధారించుటకు అడ్వకేట్ కమిషనర్ జి అరుణ్ కుమార్‌ను నియమించగా ప్రతివాదుల ప్లీడరు గురునాథర్ల సమక్షంలో సర్వేయర్ జగదీష్, ఏ భార్గవి, విఆర్ఓ అరుణకుమారి నలువైపులా సర్వే చేశారు.

మహనీయుడు ఎన్టీఆర్
నేతల నివాళి

విశాలాంధ్ర, వినుకొండ: బడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాధికారం కల్పించిన సామాజిక ఉద్యమ నిర్మాత అన్న ఎన్టీఆర్, అని ఆ మహనీయుడు ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పల్నాడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఎన్టీఆర్ 27వ వర్థంతిని గంగినేని కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భ ంగా 50 మంది రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సామాన్య రైతు కుటుంబంలో జన్మించి సినీ వినీలకాశంలో ధ్రువతారగా వెలుగొందారని అన్నారు. సంక్షేమ రాజ్యాన్ని తీసుకొచ్చిన మహనీయుడన్నారు. నేడు జగన్ అరాచక పాలనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్రంలో బియ్యం, ఇసుక, మద్యం మాఫియా తో దోపిడి చేస్తున్నారని, వినుకొండలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు గుండ్లకమ్మ ఇసుకను అక్రమంగా తరలిస్తూ కోట్లు కాజేస్తున్నారని ఆరోపించారు. టిడిపి శ్రేణులంతా ఐక్యంగా రాష్ట్రంలో సాగుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజల్లో చైతన్యాన్ని నింపి అరాచక వైసిపి పాలనను సాగనంపాలని పిలుపునిచ్చారు. మాచర్ల నియోజకవర్గం ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సాగుతున్న సైకో పాలనతో ప్రజలు భయాందోళనతో బిక్కుబిక్కుమంటున్నారని అన్నారు. ఎస్టీ సెల్ నాయకులు దారుణ నాయక్,మానుకొండ శివప్రసాదులు ప్రసంగించారు. నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల ఆద్యుడు

విశాలాంధ్ర-మంగళగిరి : టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. డాక్టర్ ఎంఎస్ఎస్ భవన్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నేతలు ఘన నివాళు లర్పించారు. అనంతరం, కొత్త బస్టాండ్ వద్ద ఎన్టీఆర్, ఎంఎస్ఎస్ విగ్రహాలకు గజమాలలు వేసి నివాళులర్పించారు. నందం అబద్దయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకి దేవి, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, రూరల్ మండల అధ్యక్షులు తోట పార్థసారథి, గోవాడ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నారైలో క్రిటికల్ కేర్‌పై అవగాహన

విశాలాంధ్ర-మంగళగిరి : చినకాకాని ఎన్నారై వైద్యశాల క్రిటికల్ కేర్ విభాగం హెచ్ఓడీ డాక్టర్ షేక్ ఆరిఫ్ బాషా ఆధ్వర్యంలో బుధవారం వైద్యశాలలో జాతీయస్థాయి సంగ్రహ 2023 కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని అడ్మినిస్ట్రేటర్ మండవ విష్ణువర్ధనరావు ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ, వైద్యరంగంలో అనేక మార్పులు వచ్చాయని అన్నారు. ఈ నేపథ్యంలో క్రిటికల్ కేర్ విభాగం అత్యంత ప్రతిష్టాత్మకమైనదని అన్నారు. వైద్య విద్యార్థులకు పలు విభాగాల పట్ల అవగాహన కల్పించేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. డాక్టర్ ఏహెచ్ చౌదరి, డాక్టర్ మురళి వెంకటేశ్వరరావు, డాక్టర్ మనోజ్, డాక్టర్ సుబ్బారెడ్డి, డాక్టర్ సుహాసిని, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మి, సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ ఈశ్వర్, డాక్టర్ కుమార్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ భద్రతా వారోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ రహదారి భద్రతా వారోత్సవా లను బుధవారం కలెక్టరేట్ అవరణలోని ఎస్ఆర్ శంకరన్ హాలు వద్ద జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలసి ప్రారంభించారు. వాహనదారులకు రహదారి భద్రత నిబంధనలపై అవగాహన కోసం రూపొందించిన ఫ్లెక్సీలు, ప్రచార పోస్టర్లు, కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. ప్రచారరథంను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 18 నుంచి 24వ తేది వరకు జరుగుతున్న వారోత్సవాలలో రహదారి భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, రోడ్డు భద్రత నిబంధనలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. విద్యాసంస్థలో రహదారి భద్రత నిబంధనలపై అవగాహన సదస్సులు, ప్రభుత్వ, ప్రైవేట్ వాహనాల డ్రైవర్లకు ప్రమాదాల నివారణపై అవగాహన ర్యాలీలు నిర్వహించాలన్నారు.

అధికారమే ధ్యేయంగా శ్రమిస్తాం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రన్న అడుగుజాడల్లో తిరిగి అధికారమే ధ్యేయంగా పట్టుదలతో శ్రమిస్తాం అని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ తెలియజేసారు. ఎన్టీఆర్ 27వ వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో జరిగిన రక్తదాన శిబిరంలో తెలుగుయువత పార్లమెంట్ కమిటి సభ్యులు, విద్యార్థి నాయకులు రక్తదానం చేశారు.రావిపాటి సాయి కృష్ణ, సింగంశెట్టి శివకుమార్, కొమ్మన నరేష్, కొమ్మినేని కోటేశ్వరరావు, ఉప్పుటూరి వెంకటేష్, బుల్లా కుమార్ బాబు, కొలిమేర్ల రాము తదితరులు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కింజరాపు అచ్చం నాయుడు, శ్రీరామ్ చినబాబు పాల్గొన్నారు.

తెలుగువారి ఆరాధ్య దైవం ఎన్టీఆర్

వర్ధంతి సభలో నేతల ఘన నివాళి

విశాలాంధ్ర-ఫిరంగిపురం: తెలుగు ప్రజల ఆరాధ్య దైవం ఎన్టీ రామారావు అని టిడిపి మండల అధ్యక్షులు మండవ నర్సింహారావు అన్నారు. ఫిరంగిపురంలో బుధవారం ఎన్టీఆర్ 27వ వర్ధంతిని నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వేములూరిపాడులో ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. నర్సింహారావు మాట్లాడుతూ తెలుగు జాతి కీర్తి ప్రతిష్టలను ప్రపంచ వ్యాప్తంగా చాటిన మహా నేత స్వర్గీయ ఎన్టీఆర్ అని అన్నారు. కొత్తపల్లి కోటేశ్వరావు, బత్తుల రమేష్, సంపతి నాగేశ్వరావు, పరిశుద్ధం, పెరికల వెళాంగిణిరాజు, ఆరె.పున్నారెడ్డి, పుల్లగూర సీతారామరాజు, బాబు, షేక్.మాబు మేస్త్రి, కటికలఅప్పారావు, అప్పయ్య, కటికల రాము, బాలజోజి, బంధనాధం సతీష్‌బాబు, గిరిరాజు, వేల్పుల అంకారావు, శేషు, వినోద్, పాశం రాఘవులు, రవికుమార్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

వినుకొండలో...

విశాలాంధ్ర, వినుకొండ: ఎన్టీఆర్ వర్ధంతిని 32 వ వార్డు కౌన్సిలర్ వాసిరెడ్డి లింగమూర్తి ఆధ్వర్యంలో బుధ వారం నిర్వహించారు. విష్ణుకుండి నగర్ నేతలు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల లు వేసి నివాళులర్పించారు. వాసు రెడ్డి హనుమంతరావు, వెంపటి. సీతయ్య, కొల్లి. శివయ్య, సోమేపల్లి. శ్రీనివాసరావు, బోడపాటి. రామారావు, పీ నాగరాజు, గోరట్ల. సుబ్బారావు, వాసిరెడ్డి. పిచ్చారావు, ముత్తినేని. యశోద రావు, తుమ్మటి. కాశి, కే నాగేశ్వరరావు పాల్గొన్నారు.

దుర్గిలో...

విశాలాంధ్ర-దుర్గి : మండల కేంద్ర మైన దుర్గిలో బుధవారం ఎన్టీఆర్ వర్ధంతి నిర్వహించారు. సూరె వెంకటేశ్వర్లు, భీమా అంజి, ఆకుల చెన్న, సూరె కృష్ణ ఆధ్వర్యంల బస్టాండ్ సెంటర్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.చిరుమామిళ్ళ మధుబాబు, కుర్రి శివారెడ్డి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎన్టీఆర్ క్యాలెండర్ ఆవిష్కరించారు. శిబిరంలో అధిక సంఖ్యలో పార్టీశ్రేణులు రక్తం దానం చేశారు. యకటీల నర్సయ్య , లింగా పుల్లయ్య, మాగులూరి నారయ్య, సింగు నాగేశ్వరరావు, రవి, మేకల హరి, రామయ్య, పగడాల చెన్నా, గై.గోపాల్, మేకల దాసు, ఓర్సు కోటేశ్వరరావు, దిగుమర్తి సుబ్బారావు, సూరె కృష్ణ, అల్లాభిష్, కోలగుట్ల రమేష్, జేమ్స్, రాజానగర్ వలి, కాసుల లక్ష్మీనారాయణ, పాదర్తి పుల్లయ్య, బొజ్జా నగేష్, యరబోతుల అమర్ తదితరులు పాల్గొన్నారు.

చిన్ని సుబ్బారావు మృతికి జంగాల ఘన నివాళి



సుబ్బారావు (ఫైల్ ఫోటో)

విశాలాంధ్ర-మంగళగిరి : ఇందిరానగర్ సెంటర్‌లో ఆ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకుడు చిన్ని సుబ్బారావు(44) తాడేపల్లి మణిపాల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి కన్నుమూశారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. పది రోజుల క్రితం సుబ్బారావుకు ఫిట్స్ రావడంతో బంధువులు ఆసుపత్రిలో చేర్పించారు. మృతదేహానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అదేవిధంగా మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, ముక్కంటి, మోహన్ రావు, కాబోతు ఈశ్వరరావు, తదితరులు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా 'నందమూరి'

విశాలాంధ్ర, తెనాలి : నియోజక వర్గంలో ఎన్టీఆర్ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ యన్.టి.ఆర్. విగ్రహా లకు, చిత్రపటాలకు కూడా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సినీరం గంలోకి ప్రవేశించి అన్ని రకాల పాత్రలను నటించి విశ్వవిఖ్యాతిని సాధించారు. సాంఘిక, పౌరాణిక, చారిత్రాత్మక, జానపద చిత్రాలను నిర్మించి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని చెప్పారు. ఆయన స్ఫూర్తితో నేటితరం ముందుకు సాగాలన్నారు. అన్నాబత్తుని జయలక్ష్మి, ఊసరపు రాజ్యలక్ష్మి, కె.రమాదేవి, డా॥పాటిబండ్ల దక్షిణామూర్తి పాల్గొన్నారు.

తెలుగు ప్రజల గుండెల్లో ధృవతార...

విశాలాంధ్ర-గుంటూరు : తెలుగు ప్రజల గుండెల్లో నాటికీ.. నేటికీ.. ముమ్మాటికీ.. ధృవతార మహానేత ఎన్టీఆర్ అని, ఆయన తెలుగు ప్రజలకు ఒక స్ఫూర్తిదాయకం నిలిచారని టీడీపీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా బుధవారం స్థానిక నాజ్‌సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభాకర్ మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవానికి, ప్రజాహిత పాలనకు ప్రతీకగా నందమూరి తారక రామారావు నిలిచారని కొనియాడారు. టీడీపీ తూర్పు ఇన్‌చార్జ్ నసీర్, మద్దిరాల మ్యాని, షేక్ ఫిరోజ్, కొనకళ్ల సత్యం, చిట్టిబాబు, యర్రగోపు నాగేశ్వరరావు, తడివాక సుబ్బారావు, బండ్లమూడి మధు, బొక్కిసం శివరాం, సయ్యద్ ఫిరోజ్, షేక్ సిరాజ్, మహమ్మద్ సీఫ్, జాగర్లమూడి శ్రీను, షేక్ జిలాని, సయ్యద్ షబ్బీర్, పోతురాజు చంద్రశేఖర్, కొండెపు శేఖర్, పున్నారావు తదితరులు పాల్గొన్నారు.

రుణయాప్‌ల వేధింపులతో యువకుడి ఆత్మహత్య

కుటుంబాన్ని పరామర్శించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-పెదనందిపాడు : మండల పరిధిలోని రావిపాడు గ్రామంలో కరిచెంచు పున్నారావు(37) వ్యవసాయంలో నష్టం రావటంతో పొలం పనులు బాధ్యతలు తండ్రికి అప్పగించి గుంటూరులో చిన్న కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. అప్పుల బాధలు తాళలేక రుణయాప్‌లో రుణం తీసుకుని కొంత బాకీ తీర్చేశాడు. రుణ యాప్‌కు కిస్తీలు కట్టలేకపోయాడు. వారి వేధింపులు తట్టుకో లేక 4 రోజుల క్రితం పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. 4 రోజులుగా మృత్యువుతో పోరాడి బుధవారం తుదిశ్వాస విడిచాడు. ఆయన స్వగ్రామమైన రావిపాడుకు మృతదేహాన్ని తరలించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. అజయ్‌కుమార్ మాట్లాడుతూ పంటలు నష్టం రావటంతో రుణ యాప్‌లకు బలిఅయ్యాడని, ఈ కుటుంబానికి తగిన నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ప్రత్తిపాడు నియోజకవర్గ కార్యదర్శి ఎం.రమేష్‌బాబు, రైతు సంఘ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ల అమరేశ్వరరావు, ప్రత్తిపాడు మండల కార్యదర్శి ఆర్.ఆదేశ్వరరావు వారి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ఉన్నారు.

ముగిసిన సంక్రాంతి క్రీడలు

విశాలాంధ్ర-పిడుగురాళ్ళ : పిడుగురాళ్ల పట్టణంలోని స్కాలర్స్ డిగ్రీ కాలేజి గ్రౌండ్స్‌లో నిర్వహించిన సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రారంభమైన క్రీడా ఉత్సవాలు బుధవారం ఘనంగా ముగిసాయి. తుది పోరులో పబ్బతి డిటల్స్, త్రిలోక్ సీసీ జట్లు తలపడగా మాజీ కౌన్సిలర్ కొక్కెర కొండలు కెప్టెనుగా వ్యవహరించిన త్రిలోక్ సీసీ వారు ఘనవిజయం సాధించారు. టోర్నమెంట్ నిర్వాహకులు మనోజ్ సీసీ సభ్యులు కొమ్మా మహేష్, స్కాలర్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆవుల జనార్దన్ రావు విజేతలకు ట్రోఫీ, నగదు బహుమతిని అందజేశారు.

పేదవాడికి అందుబాటులో వైద్యం...

హామీ ఏమైంది?

విశాలాంధ్ర-గుంటూరు: తాము అధికా రంలోకి వస్తే ప్రతి పేదవాడికి వైద్యం అందుబాటులో ఉండేలా చేస్తామని సీఎం జగన్ అన్నారనీ, నేడు ఆ హామీ ఏమైందని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు్ ప్రశ్నించారు. స్థానిక మల్లయ్య లింగంభవన్‌లో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వలి, బందెల నాసర్ జీ మాట్లాడుతూ , ఉమ్మడి గుంటూరు జిల్లాలో సీహెచ్‌సీ కేంద్రాల్లో 25, 50 యూనిట్ల రక్తం నిల్వ చేసుకునే సామర్థ్యం కలిగిన ఆత్యాధునికమైన ఫ్రిజ్‌లను రెండు సంవత్సరాల క్రితమే ప్రభుత్వం కొనుగోలు చేసి సీహెచ్‌సీ కేంద్రాలకు పంపించిందని, ఇంతవరకు కనీసం వాటిని సీల్ కూడా తీయలేదని మండిపడ్డారు, నాడు-నేడు పేరుతో ఆసుపత్రులను నిర్మిస్తున్నా రని, ఆ నిర్మాణం పూర్తి అయ్యేంతవరకు రక్త నిల్వ కేంద్రం ప్రారంభించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. సీహెచ్‌సీల్లో స్పెషాలిటీ వైద్యులు ఉన్నా కూడా సామాజిక ఏరియా వైద్యశాల రక్తము ఉండదని అప్పటికప్పుడు స్థానికంగా దాని సమకూర్చలేమని చెప్పడంతో కాన్పులకు మహిళలు గుంటూరు జీజీహెచ్‌కే వస్తున్నారని అన్నారు. రక్త నిల్వ కేంద్రాలకు అవసరమయ్యే బ్లడ్ ప్యాకెట్లను గుంటూరు జీజీహెచ్, తెనాలి, నరసరావుపేట ప్రాంతీయ వైద్యశాల నుంచి పొందటానికి సీహెచ్‌సీలకు అనుమతులు ఉన్నాయని, కానీ ఇప్పటివరకు చాలా ఆసుపత్రుల్లో గదులు నిర్మించక పాత గదుల్లో ఫ్రిజ్‌లు, ఇతర సామాగ్రిని పెట్టలేక వాటిని వినియోగంలోకి తేలేదని తెలిపారు. సొంత జిల్లాలోనే ఇన్ని సమస్యలు ఉన్నా కూడా వైద్య శాఖ మంత్రి పట్టించకపోవడం ఏంటని మండిపడ్డారు. సమస్యను పరిష్కరించకపోతే దశల వారీ ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య, రెహమాన్, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి యశ్వంత్, అమరనాథ్, వీరాంజనేయులు, పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడికి నివాళి

విశాలాంధ్ర - భట్టిప్రోలు : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారాక రామారావు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు. ఎన్‌టి రామారావు 27 వర్ధంతి బుధవారం నిర్వహించారు. భట్టిప్రోలు, వెల్లటూరు, పెదపులివర్రు గ్రామాల్లోని ఎన్‌టిఆర్ విగ్రహాలకు ఆనందబాబు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. పెసర్లంకలో జరిగిన కార్యక్రమంలో ఎన్టీఆర్ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకట సుబ్బయ్య పూలమాలలు వేసి నివాళు

లర్పించారు. తూనుగుంట్ల సాయిబాబా, మోటూరు పుణ్యశ్రీనివాసరావు, వాకా వెంకటనారాయణ, ఆదిన బసవపున్నయ్య, జొన్నాదుల వెంకటేశ్వరరావు, కూరపాటి రఘురామయ్య, ఈడె శ్రీనివాసరావు, వాకా శేషు, వేములపల్లి జగన్నాదరావు, గోవర్ధనగిరి సుధాకర్, బొర్రా శరాబంది, జంపాని వీరయ్య, నూతక్కి దినకర్‌బాబు, దాసరి నారాయణరావు, జి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.పెదపులివర్రులో దాసరి మురళీ వైద్య శిబిరం ప్రారంభించారు. ఆనందబాబు పాల్గొన్నారు.

ఎంపీ జయదేవ్ కార్యాలయంలో:

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఎన్టీఆర్ వర్ధంతి స్థానిక బృందావన్‌గార్డెన్స్‌లోని ఎంపీ గల్లా జయదేవ్ కార్యాలయంలో నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గుంటూరు పార్లమెంట్ అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జులు నసీర్ అహ్మద్, కోవెలమూడి రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు. **గుంటూరు పశ్చిమ నియోజకవర్గ** టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర(నాని) ఎన్టీఆర్ విగ్రహాలకు, ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముత్యాలరెడ్డి నగర్, సాయిబాబా రోడ్, జిల్లా కోర్ట్, కొరిటెపాడు, పట్టాభిపురం, మారుతి నగర్, గుజ్జనగుండ్ల, నల్లచెరువు ప్రాంతాలలో అన్నదానం కార్యక్రమాల్ని ఏర్పాటు చేసారు. కొమ్మాలపాటి శ్రీధర్, మాజీ శ్యాసనమండలి సభ్యులు రాయపాటి శ్రీనివాస్, మాజీ మిర్చియార్డ్ చైర్మన్ వెన్న సాంబశివారెడ్డి, కార్పొరేటర్లు కొమ్మినేని కోటేశ్వరరావు, ఈరంటి వరప్రసాద్, వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్ పాల్గొన్నారు. జిల్లా టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతిని నిర్వహించారు. ఎన్టీఆర్ ఆరోగ్య రథం ప్రారంభించారు.

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రజల హృదయాల్లో నందమూరి తారకరామారావు స్థానం ఎప్పటికీ సుస్థిరమని మేధావుల ఫోరం కన్వీనర్ పీఎస్ మూర్తి కీర్తించారు. బుధవారం సంస్థ కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం జరిగింది.ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొండా శివరామిరెడ్డి, ఎవికె సుజాత, కావూరి సత్యన్నారాయణ, అమరాచారి, రాజశేఖర్, సాయిబాబులు ఉన్నారు.

మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు...

మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించిన మహనీయులు నందమూరి తారకరామారావు అని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యర్శి షేక్.లాల్ వజీర్ కొనియాడారు. స్థానిక బృందావన్‌గార్డెన్స్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో ఎన్టీఆర్ 27వ వర్ధంతి కార్యక్రమం బుధవారం జరిగింది. తొలుత టీడీపీ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి నాని, లాల్ వజీరులు పేద మహిలలకు చీరలు పంచారు. డీఎస్ఆర్, పెద్ది శివరామ ప్రసాద్, ధర్మ కిషోరి, కమల, సంధ్య, వై.లక్ష్మీ, సుజాత, ఆలపాటి రాజేంద్ర, కస్తూరి, తదితరులు పాల్గొన్నారు.

విజయపురిసౌత్ ...

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : ఎన్టీఆర్ వర్ధంతిని వస్తుపురి శ్రీరామూర్తి ఆధ్వర్యంలో బుధవారం నాగులవరంలో నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గుండాల శ్రీనివాసయాదవ్, చిన లింగయ్య, ఎం.రామకృష్ణ, చెక్కల అంజి, మాజీ ఎంపీపీ గన్నెబోయిన వెంకటేశ్వర్లు, దుర్గయ్య, జూలకంటి శ్రీనివాస రెడ్డి, గన్నెబోయిన వెంకటేశ్వర్లు, వి.గోవిందు, బాబు పాల్గొన్నారు.

విజయపురిసౌత్

చిలకలూరిపేట

చిలకలూరిపేట

విశాలాంధ్ర-చిలకలూరిపేట : టీడీపీ శ్రేణులు నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్టీఆర్ వర్ధంతి నిర్వహించారు. తెలుగు యువత, ఐ-టీడీపీ, టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. అనంతరం బైక్ ర్యాలీతో బయలుదేరి ఎఆర్‌టీ సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి ప్రత్తిపాటి పార్టీ నాయకులతో కలిసి గజమాలను వేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గురజాలలో...

విశాలాంధ్ర-గురజాల : టీడీపీ నాయకుడు చల్లగుండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి నిర్వహించారు. చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విశ్వవిఖ్యాత నట సార్వభౌమ పద్మశ్రీ నందమూరి తారక రామారావు 27వ వర్ధంతిని పురస్కరించుకొని గురజాల నియోజకవర్గం వ్యాప్తంగా పలు వృద్ధాశ్రమాలలో అన్నదాన కార్యక్రమాలు, దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది.ఆణిగ్రేస్ వృద్ధాశ్రమం గంగవరం గ్రామంలోని అక్షయ ఫౌండేషన్ వృద్ధాశ్రమం దాచేపల్లి మండల పరిధిలో ఇరికేపల్లి గ్రామంలోని మాతపిత వృద్ధాశ్రమం కేసానుపల్లి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ భగవాన్ కాశీనాయన వృద్ధాశ్రమం మాచవరం మండలం పిన్నెల్లి గ్రామంలోని అమ్మ వికలాంగుల వృద్ధుల ఆశ్రమం, పిడుగురాళ్ల మండలం తుమ్మలచెరువు గ్రామంలోని మరియమ్మ వృద్ధాశ్రమాలలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.

గురజాలలో చీరల పంపిణీ

ఏపీ ఎన్జీఓ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నాగూర్ షరీఫ్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ రాష్ట్ర ఎన్నికలు సందర్భంగా విజయవాడ ఎన్జీఓ హోం నందు బుధవారం నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. అయితే ఒక్కొక్క పోస్టుకు ఒక్కొక్క నామినేషన్ మాత్రమే దాఖలు కావటంతో ఎన్నికల అధికారి రామకృష్ణారెడ్డి ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినట్టు తెలియజేశారు. రాష్ట్ర అధ్యక్షునిగా బండి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా కె.వి శివారెడ్డి ప్యానల్ ఏకగ్రీవంగా ఎన్నిక జరిగినట్లు తెలియజేశారు. ఈ ప్యానల్ నందు గుంటూరు జిల్లా వాసి మెడికల్ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్న సీనియర్ నాయకులు షేక్ నాగూర్ షరీఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. బండి శ్రీనివాసరావుకి, ప్రధాన కార్యదర్శి కె.వి శివారెడ్డికి, గుంటూరు జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఉద్యోగులకు తన వంతు సహకారం అందిస్తానన్నారు.

పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా మిట్టపల్లి

విశాలాంధ్ర-నరసరావుపేట : నూతనంగా ఏర్పడిన పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ తొలి చైర్మన్‌గా ఎన్ఈసీ విద్యా సంస్థల డైరెక్టర్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మిట్టపల్లి రమేష్‌ను నియమిస్తూ ప్రభుత్వం బుధవారం జీఓ విడుదల చేసింది. పార్టీకి తాను చేసిన సేవలను గుర్తించి ప్రతిష్టాత్మకమైన పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా తనను ఎంపిక చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి, తనకు పదవి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలుతో పాటు జిల్లాలోని ప్రజాప్రతినిధులకు మిట్టపల్లి రమేష్ ధన్యవాదాలు తెలిపారు.

వంద శాతం ఉద్యోగాల కల్పనే

కెఎల్‌యూ లక్ష్యం

విశాలాంధ్ర-తాడేపల్లి : ఎంబిఎ చదవడమంటే నాలుగు గోడల మధ్య కూర్చుని చదవడం మాత్రమే కాదని ఆధునిక వ్యాపార రంగంలో పెరిగిన పోటీకి అణుగుణంగా ఎంబిఎ చదవుతున్న విద్యార్థులు తయారవ్వాలని కెఎల్ విశ్వవిద్యాలయం డీన్ ఎంహెచ్ఎస్. డాక్టర్ ఎం.కిషోర్‌బాబు అన్నారు. బుధవారం నాడు కెఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంబిఎ సదస్సులో పాల్గొని ఆయన ప్రసంగించారు. జాతీయ స్థాయిలో ఎంతో ప్రఖ్యాతి గాంచిన ఇమార్టికస్ అనే విద్యా సంస్థతో కలిసి కెఎల్ బిజినెస్ కళాశాల సంయుక్తంగా నిర్వహించనున్న ఎంబిఎ-ఫిన్‌టెక్ అనే కార్యక్రమనికి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి ఇమార్టికస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అపూర్వ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డీన్ డాక్టర్ ఎం.కిషోర్‌బాబు మాట్లాడుతూ ఆక్స్‌వర్డ్, పార్వార్డ్ లాంటి విదేశీ విశ్వవిద్యాలయాలతో తమ విశ్వవిద్యాలయానికి ఒప్పందాలు ఉన్నాయన్నారు. ప్రతి ఏటా విదేశాల నుండి పలువురు అద్యాపకులు తమ విశ్వవిద్యాలయానికి విచ్చేసి విద్యాభోధనలు చేస్తారన్నారు. వంద శాతం ఉద్యోగాల కల్పన తమ ప్రత్యేకత అని ఆయన అన్నారు. విదేశాలలో ఎంబిఎలో కేవలం నాలుగు అంశాల విద్యాభోధన జరుగుతుందని, తమ విశ్వవిద్యాలయంలో ఎనిమిది అంశాలపైన విద్యాభోధన చేస్తున్నామన్నారు. ఇమార్టికస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అపూర్వ ప్రస్తుత పరిస్థితుల్లో ఎంబిఎ-ఫిన్‌టెక్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాల గురించి వివరించారు. ఐఐటి రూర్కీ యాజమాన్య అధిపతి డాక్టర్ రజత్ అగర్వాల్మాట్లాడుతూ భారతీయ, ప్రపంచ ఫిన్‌టెక్ పరిశ్రమ, ఎంబిఎ ఫిన్‌టెక్ విద్యార్థులకు దాని వృద్ధి అవకాశాలపై మైక్రో అవలోకనాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి భాషను విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారది వర్మ, ప్రొఫెసర్, వైస్ చాన్సలర్ డాక్టర్ ఎన్.వెంకటరామ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.జగదీష్, ఎంబిఎ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సీహెచ్ బాలాజీ, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరయ్యారు.

'ఉపాధి'లో కూలీల సంఖ్య పెంచండి

విశాలాంధ్ర-దుర్గి : ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచే బాధ్యత ఫీల్డ్ అసిస్టెంట్లపై ఉందని ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్ అన్నారు. బుధవారం మండలకార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, మండల సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి నిర్దేశించిన 6000 మంది టార్గెట్‌ను పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాల వారీగా ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్‌తో రివ్యూ చేసి లక్ష్యాన్ని చేరుకునే విధంగా సూచనలు ఇచ్చారు. కూలీలందరూ పనులకు రావాలని ఆయన కోరారు. ఎంపీడీఓ జీఎల్ గుప్తా, ఏపీఓ జి.చిన వెంకటేశ్వర్లు, పర్యవేక్షకులు శివప్రసాద్ పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ మంచినీటి కుళాయి

విశాలాంధ్ర, వినుకొండ: స్థానిక 23 వ వార్డు లో సిసి రోడ్డుకు ఇరువైపులా ఉన్నమంచినీటి పైపుల స్థానంలో నూతన పైప్ లైన్ పనులను ప్రారంభించేందుకు సన్నాహక చర్యలు ప్రారంభించారు. ఈ మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ షేక్ దస్తగిరి సతీమణి కౌన్సిలర్ షకీల వార్డులో ఉన్నటువంటి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి కనెక్షన్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. కౌన్సిలర్ నన్నేసా పాల్గొన్నారు.

మరియమ్మకు నివాళి

విశాలాంధ్ర-ఫిరంగిపురం: మండలంలోని బేతపూడి చైతన్య నగర్‌కు చెందిన వైకాపా సీనియర్ నాయకుడు ఫ్రాన్సిస్ భార్య మరియమ్మ మృతి చెందింది. సీనియర్ నాయకుడు జొన్నలగడ్డ ఫ్రాన్సిస్, తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ బుధవారం ఆమె మృతదేహానికి నివాళు లర్పించారు. ఫ్రాన్సిస్ కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి సంతాపాన్ని తెలిపారు. మరియమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. షేక్.కాశీం షహీద్, ఐలా చెన్నారెడ్డి, కె.అప్పిరెడ్డి, జి.మస్తాన్‌వలి, షేక్. ఖాజావలి, వై.నాగేశ్వరావు , చిన్న సుభానీ, పెరికల మరియబాబు, పెరికల చిన్న, పెరికల చంటి, వినుకొండ సుభానీ, పోలిశెట్టి అయ్యప్ప షేక్. షరీఫ్, సాల్మన్, జొన్నలగడ్డ వందనం నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

అబద్ధానికి ఫ్యాంటూ, షర్టు వేస్తే జగన్

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్

విశాలాంధ్ర-మంగళగిరి : అబద్ధానికి ఫ్యాంటూ షర్టూ వేస్తే జగన్‌మోహన్ రెడ్డిలా ఉంటుందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సీఎం తీరుపై మండిపడ్డారు. మంగళగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ కాండ్రు శ్రీనివాసరావుతో పాటు న్యాయవాది కొమ్మారెడ్డి వీరరాఘవరెడ్డి, రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు నూతలపాటి నంబూద్రిపాద్, తిరువీధుల నరసింహమూర్తి పార్టీలో చేరిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బుధవారం ఈద్గా ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో టీడీపీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ దేశానికి అభివృద్ధి, సంక్షేమం పరిచయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అని నమ్మి తెలుగుదేశం పార్టీని ఆరంభించారన్నారు. మహిళలకు ఆస్తి హక్కు, బీసీలకు 34 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించిన మహానాయకుడు ఎన్టీఆర్ తెలుగుజాతి కీర్తి కిరీటం అని అన్నారు. తెలుగువారిని మద్రాసీలు అనేవారని టీడీపీ ఆవిర్భావం తరువాత తెలుగు ప్రజలకు గుర్తింపు తెచ్చిన ఘనత వహించిన ఎన్టీఆర్ వారసునిగా తెలుగుదేశం పార్టీలో భాగస్వామిని కావడం తన అదృష్టమన్నారు. తాత ఎన్టీఆర్ అంత మంచి పేరు తెచ్చుకోలేకపోవచ్చు కానీ ఆయనకు చెడ్డపేరు మాత్రం తీసుకురానని ప్రతినబూనారు. తెలుగుదేశం పార్టీలోకి కాండ్రు శ్రీనివాసరావుకు హృదయపూర్వకంగా స్వాగతం పలుకుతున్నానన్నారు. మునిసిపల్ చైర్మన్‌గా మంగళగిరి పట్టణాన్ని శ్రీనివాసరావు ఎంతో అభివృద్ధి చేశారన్నారు.కాండ్రు శ్రీనివాసరావు వైఎస్సార్ మనిషి అని, జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత శ్రీనివాసరావులాగే వైఎస్ అభిమానులు అందరినీ వైసీపీ నుంచి తరిమేస్తున్నారని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలు, నాయకులను గౌరవంగా పలకరిస్తామని, ఒక కార్యకర్తకు ఇబ్బంది వస్తే పార్టీ మొత్తం అండగా నిలిచే పార్టీ టీడీపీ అని అన్నారు. విద్య, వైద్యం, స్వయం ఉపాధి వంటి రంగాల్లో టీడీపీ క్యాడర్‌కు అండగా పార్టీ నిలుస్తోందన్నారు. నియోజకవర్గానికి వివిధ బడ్జెట్లలో సీఎంఇస్తున్నట్టు ప్రకటించిన రూ.2600 కోట్లలో ఒక్క రూపాయి అయినా ఖర్చు చేశారా అని ఎమ్మెల్యేని నిలదీశారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మాచర్ల

E.P NO 70/2009 O.S NO : 71/2005

బిట్వీన్,

బండ్ల నాగయ్య - D.Hr

మరియు

ఉప్పుతోళ్ల రాంబాబు (DIED) LRs

ఉప్పుతోళ్ల మాధవి మరియు 5 ఇతరులు.

టు,

ఉప్పుతోళ్ల సునీత తండ్రి రాంబాబు (లేటు)

R/o. ముటుకూరు, దుర్గి మండలం,

గుంటూరు జిల్లా - J.DRs/R6

పై నెంబరు EPని D.Hr మీపై EP ని షెడ్యూలు దాఖల ఆస్తి వేలం కొరకు మరియు పరిహారార్థం దాఖలు చేసి ఉన్నాడు. పై నెంబరు లోని EPలో మీకు గల అభ్యంతర ములను మీరు స్వయంగాను లేక శ్రీ కోర్టు వారి అన్ని ప్రశ్నలకు జవాబు ఇవ్వగల న్యాయవాది ద్వారా గాని **ది.2-2-2023వ తేదీన ఉదయం 10:30 గంటలకు** పై కోర్టు వారి ఎదుట హాజరు కావలెయును. లేని యెడల పై EP ని మీ పరోక్షమున తీర్మానం చేయబ డును అని మీకు తెలియజేయడం అయినది.

వాయిదా తేది. 2-2-2023.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

గంద్రకోట శ్రీనివాసరావు

D.Hr తరపు న్యాయవాది.

మాచర్ల -522426.

ఒరిజినల్ క్లియరెన్స్ లెటర్ పోయినది

పాముల జాన్ విక్టర్ తండ్రి సామియేలు. మంచికల్లు గ్రామం, రెంటచింతల మండలం, పల్నాడు జిల్లా. నేను రెంటచింతలలో **(TWO WHEELER** నెంబర్ **AP07DY 2948)** నా ఒరిజినల్ క్లియరెన్స్ లెటర్ను జిరాక్స్ తీసుకుని మా గ్రామం వెళ్తు ఉండగా మార్గమధ్యంలో ఎక్కడో పోయినది. ఎవరికైనా దొరికిన యెడల **7601099701** నంబర్ కు తెలియపరచగలరు.

General Notice

IN THE COURT OF THE HON'BLE 1 ST ADDL. SENIOR CIVIL JUDGE::GUNTUR

Creditor I.P.No: 100/2022

Between:

Yalavarthi Siva Krishna Prasad, S/o. Late Gopi Chand,R/o Ithanagar, Tenali, Guntur Dist. - Petitioner

And

1) Battula Srinivasa Rao, S/o. Veera Raghavulu, Circle Inspector under Suspension, **2) Challapalli Parisuddam,W/o. Battula Srinivasa Rao,** Both are R/o. Door No: 4-2-13 & 4-2-14, 2nd floor, Flat No: 201, Venela Residency, Opp. Gas Godown, Sri Sri Vari Veedhi, Maruthi Nagar, Pattabhipuram (P.O), Gujjanagundla Area, Guntur-6, **3) Kolli Rajani, W/o. Kolli Maheshwara Rao,** R/o. Repena guntla, Nekarikallu Mandal, Palnadu Dist.,

4) The Official Receiver, Dist.Court Complex, Guntur. **- Respondents**

పై నెంబరు ఐ.పి లోని పిటీషనరు, 1వ రెస్పాండెంటును ఇన్ సాల్వెంటుగా డిక్లేర్ చేసి మరియు 1వ రెస్పాండెంట్ అయిన బత్తుల శ్రీనివాసరావు గారు తన సగ భాగము **3వ రెస్పాండెంట్ పేరుతో ది:04-04-2022న** వ్రాసిన **సేల్ డీడ్ నెం:2656/2022** యస్.ఆర్.ఒ.నల్లపాడు దస్తావేజును రద్దు పరచి, దస్తావేజు తాలూకా **1వ రెస్పాండెంట్** సగ భాగము ఆస్తిని **4వ రెస్పాండెంట్** వారి కోర్టులో చేసి, వేలం వేసి తన బాకీ ఇప్పించవలసినదిగా కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా సదరు పిటీషన్ పై ఎవరికైన ఏవిధమైన అభ్యంతరములు ఉన్నను తెలుపుకొన వలసినదిగా శ్రీ కోర్టు వారు జనరల్ నోటీసు నిమిత్తము **ది:30-01-2023కి** వాయిదావేసినారు. కావున ఆ రోజున **ఉ.గం.10-30ని.లకు** ఆక్షేపణలు ఉన్నవారు పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 30-01-2023

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

మాదినేని రాంప్రసాద్, సూర్యదేవర రామకృష్ణ, పిటీషనరు తరపు అడ్వకేట్స్, తెనాలి, గుంటూరు జిల్లా, సెల్:9246469955

వేలం ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి : మాచర్ల వారి కోర్టులో

E.P.90/2020, O.S 205/2017

బిట్వీన్ :

వీర్ల శ్రీను అలియాస్ శ్రీనివాసరావు - D.H.R.

మరియు

కంపసాటి రమణయ్య తండ్రి బ్రహ్మయ్య

R/o సిరిగిరిపాడు - J.D.R.

పై నెంబరు E.P లో JDR, DHR యొక్క బాకీ చెల్లించని కారణాన శ్రీ కోర్టు వారు ఈ క్రింది షెడ్యూలు ఆస్తులను వేలం వేయుటకు నిర్ణయించినారు. కావున వేలం పాటలో పాల్గొన దలచిన వారు **ది.7-2-2023న** పై కోర్టులో హాజరై వేలంపాట పాడుకొనవచ్చును.

షెడ్యూలు : అయిటం నెం.1 : నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, మాచర్ల సబ్ రిజిస్టార్ ఇలాక, సిరిగిరిపాడు రెవెన్యూ గ్రామం, వెల్దుర్తి మండలం, గుంటూరు జిల్లా, ప్రస్తుతం పల్నాడు జిల్లా, సర్వేనెం.434-2 లో గల ఎ.2.27 సెంట్ల మెట్ట భూమికి **హద్దులు : తూర్పు :** కంపసాటి శ్రీను, **పడమర :** కంపసాటి హనుమయ్య, **ఉత్తరం :** గోసుల గురువులు, **దక్షిణం :** కంపసాటి పెదకొండలు. **D.H.R విలువ : 1,40,000/-**

అమీనా విలువ : 5,00,000/-

అమీనా బెస్ట్ వారెంట్ విలువ : 5,50,000/-

అయిటం నెం.2 : నరసరావుపేట రిజిస్ట్రేషన్, మాచర్ల సబ్ రిజిస్టార్ ఇలాకా, సిరిగిరిపాడు గ్రామ రెవెన్యూ పరిధిలోగల, వెల్దుర్తి మండలం, గుంటూరు జిల్లా, **ప్రస్తుతం : పల్నాడు జిల్లా, సర్వేనెం. 157 లో** గల **ఏ.2-00** సెంట్లు గల మెట్ట భూమికి **హద్దులు : తూర్పు :** దేవిశెట్టి వెంకటరావు, **పడమర :** కంపసాటి ఎలమంద, **ఉత్తరం :** కొక్కెర వెంకటేశ్వర్లు, **దక్షిణం :** కొర ముట్ల వెంకటరామమ్మ

D.H.R **విలువ : 1,10,000/-**

అమీనా విలువ : 5,00,000/-

వాయిదా : 7-2-2023.

హారదర్ హియరింగ్ : 14-2-2023.

గమనిక : పై షెడ్యూలు ఆస్తులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, ప్రస్తుతం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాచర్ల వారి బ్యాంకులో తనఖా ఉండి ఉన్నందున షరతులకు లోబడి వేలంపాట జరుగును.

పేర్ల వెంకటేశ్వర్లు., అడ్వకేట్/నోటరీ

మాచర్ల-522426

సెల్ : 9440612707.

భట్రాజు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా సాయి కుమార్ రాజు నియామకంపై హర్షం

విశాలాంధ్ర-రొంపిచర్ల: ఆంధ్ర ప్రదేశ్ భట్రాజు సంఘం ఉమ్మడి గుంటూరు జిల్లా యువజన సంఘం అధ్యక్షుడిగా కాసుల మహేంద్ర సాయి కుమార్ రాజు నియామకం పట్ల ఎపి భట్రాజు సంఘం రాష్ట్ర కార్యదర్శి సరికొండ తిమ్మరాజు బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరుకు చెందిన కాసుల మహేంద్ర సాయి కుమార్ రాజు భట్రాజు యువజన సంఘం ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడిగా ఎపి భట్రాజు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూరపాటి కోటంరాజు, భట్రాజు ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ కూరపాటి గీతాంజలి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారని అన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో భట్రాజు సంఘం, యువజన సంఘం బలోపేతానికి యువజన సంఘం అధ్యక్షుడు సాయి కుమార్ రాజు కృషి చేయాలని ఆయన కోరారు.

పారిశుధ్యంపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో రామిరెడ్డిపాలెం గ్రామంలో బుధవారం జలజీవన్ మిషన్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్యంపై అవగాహన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డ్వాక్రా మహిళలకు పారిశుధ్యం పై అవగాహన కలిగించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జలజీవన్ మిషన్ మండల కో-ఆర్డినేటర్ బాబూరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు కుళాయిల ద్వారా సురక్షిత మంచినీటి అందించాలని జలజీవన్ మిషన్ లక్ష్యమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2024 కల్లా ప్రతి మనిషికి ప్రతి రోజు 55లీటర్ల మంచినీటిని అందించాలని ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. గ్రామస్తులు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జలజీవన్ మిషన్ ప్రతినిధి నవీన్ కుమార్, యానిమేటర్లు, ఆశా కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర-చిలకలూరిపేట: సంక్రాంతి పండుగ సందర్భంగా జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిలకలూరిపేట పట్టణములోని 32 వార్డు మార్కండేయ నగర్ లో ముగ్గుల పోటీలను నిర్వహించారు. విజేతలకు బుధవారం సాయంత్రం జరిగిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఛైర్మన్ షేక్ జాన్ సైదా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాన్ సైదా మాట్లాడుతూ మన సాంస్కృతి సంప్రదాయాలను మనం అవలంభించి కాపాడుకోవాలని అన్నారు. అనంతరం విజేతలకు మొదటి బహుమతి 5 వేలు, రెండవ బహుమతి 3వేలు, మూడోవ బహుమతి 2 వేలు, నాల్గవ బహుమతి వెయ్యి రూపాయలను జాన్ సైదా అందజేశారు. ఈ కార్యక్రమంలో 15 వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, మున్సిపల్ మాజీ ప్రతిపక్ష నాయకులు షేక్ అబ్దుల్ రవూఫ్, గొంటు శ్రీనివాస రెడ్డి, బి వి రెడ్డి, మానుకొండ శేషిరెడ్డి, షేక్ కరిముల్లా, నకరికంటి శ్రీకాంత్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆంకు నివాళి

విశాలాంధ్ర-రెంటచింతల: రెంటచింతలలో బుధవారం ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండ వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మండల టీడీపీ అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి మాట్లాడుతూ తెలుగుజాతి కీర్తిప్రతిష్టలు ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత ఎన్టీఆర్‌దే అన్నారు. ఎన్టీఆర్ ఆశయసాధన కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. అనంతరం పులిహోర పంపిణీ చేశారు. కార్యక్రమంలో గొంటు సుమంత్ రెడ్డి, ప్రభురాజు, కృష్ణారెడ్డి, రాజారెడ్డి శివయ్య, పున్నారావు అన్ని గ్రామాల నేతలు పాల్గొన్నారు. గురజాల ఎన్టీఆర్ అభిమానులు రెంటచింతలలో ఉన్నటువంటి అతిదూతల వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు.

అభివృద్ధి, సంక్షేమంపై సమీక్ష

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: గ్రామ వార్డు సచివాలయాల్లో ప్రభుత్వ సేవల ధరఖాస్తులను నిర్దేశిత సమయంలో పరిష్కరించేలా క్షేత్రస్థాయి ఉద్యోగులను జిల్లా స్థాయి, రెవెన్యూ డివిజన్, మండల స్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరం నుంచి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రెవెన్యూ డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సచివాలయం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను ఇంజనీరింగ్ అసిస్టెంట్, మహిళాపోలీస్, ఎఎన్ఎం ప్రతి వారం సందర్శించి, అక్కడ పరిస్థితులను ఆన్లైన్ లో అప్లోడ్ చేసి, సమస్యలు ఉంటే ప్రదానోపాధ్యాయులు దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా పోలీసులు నెలకు రెండుసార్లు అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఆధార్ కార్డు తీసుకొని 10 సంవత్సరాలు పూర్తి అయిన వారు అప్డేషన్ చేసుకోవటానికి జనవరి 19 నుంచి 24 వరకు జిల్లాలోని అన్ని సచివాలయాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని, పాఠశాలలు, కళాశాలలు వద్ద ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలి

విశాలాంధ్ర-రెంటచింతల : రాబోయే పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదింపచేయాలని కోరుతూ బీజేపీ మాచర్ల నియోజకవర్గ పర్యవేక్షకులు తూని తెర వెంకటేశ్వర్లుకు ఎమ్మార్పీఎస్ నేత శ్రీనివాసరావు బుధవారం వినతిపత్రం అందజేశారు. వర్గీకరణకు బహిరంగ మద్దత్తు ప్రకటించిన బీజేపీ నేడు జాప్యం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో వెంకయ్య, మల్లయ్య, యోబు, రాజేష్, మరియబాబు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ తీర్థం పుచ్చుకున్న టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-వెల్దుర్తి : మండల పరిధిలోని గుండ్లపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకులు తమ అనుయాయులతో మాచర్ల శాసనసభ్యులు ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. గ్రామానికి చెందిన సాని బ్రహ్మయ్య, సాంబశివరావులు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి బడుగు బలహీన వర్గాలకు చేస్తున్న అభివృద్ధిని చూసి వైసీపీలో చేరినట్లు తెలిపారు. ఎంపీపీ చింతా శివరామయ్య, ఆదినారాయణ, జివిశెట్టి శ్రీనుల సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు...

విశాలాంధ్ర-తాడేపల్లి : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి సందర్భంగా తాడేపల్లి మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి అమరా సుబ్బారావు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

ఈ కార్యక్రమంలో దొప్పలపూడి జ్యోతి బసు, దాసరి కృష్ణ, వల్లభాపురం శంకర్, అరవపల్లి శ్రీనివాసు, షేక్ నాగుల్, చొక్కా మధు, ప్రాతూరు రాజేష్, కామినేని సాంబశివరావు, చావలి సురేష్, కొలంటి మాణిక్యం, రాయపూడి కిరణ్, డీకొల్లు చైతన్య, వంగురు వెంకటేశ్వరరావు(భీముడు), దావులూరు శ్రీనివాసరావు, అవ్వారు అర్చన, గుంటుపల్లి లక్ష్మి, బాలాజీ నాయక్, నరసింహ నాయక్, తురక ఏలియా, అక్కినేని సుబ్రహ్మణ్యం, తమ్మ శంకర్ రెడ్డి, గొర్ల వేణుగోపాల్ రెడ్డి, అమ్మిశెట్టి సుబ్రహ్మణ్యం, బిరుదుగడ్డ రమేష్, శేషంశెట్టి శ్రీనివాసరావు, కునపు రెడ్డి రమేష్, తాంద్ర కిషోర్, బొప్పా రవితేజ, నూతక్కి నాగేశ్వరరావు, మొక్కపాటి మధు తదితరులు పాల్గొన్నారు.

యుగపురుషుడు ఎన్టీఆర్

విశాలాంధ్ర-నరసరావుపేట: బడుగు,బలహీన వర్గాల సంక్షేమానికి నిరంతరం శ్రమించిన యుగపురుషుడు అన్న నందమూరి తారకరామారావని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు అన్నారు. ఎన్టీఆర్ 27వ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం నరసరావుపేట పట్టణంలో స్థానిక జూపల్లి సెంటర్, రిజిస్టర్ ఆఫీస్, స్టేషన్ రోడ్లోని అండర్ గ్రౌండ్ బ్రిడ్జ్, రామిరెడ్డిపేట వార్డులలో ఎన్టీఆర్ విగ్రహాలకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రామిరెడ్డిపేటలోని దివంగత ఎన్టీఆర్, టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ రావిళ్ళ లక్ష్మీ నారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేల్పుల సింహాద్రి యాదవ్, కడియాల రమేష్, మన్నన్ షరీఫ్, మీరవాలి, కొల్లి బ్రహ్మయ్య, పోక శ్రీనివాస్ రావు, కొట్ట కిరణ్, నాగ సుధీర్, రావిళ్ళ పెద్ద నాగేశ్వరరావు, సంజీవ్ రావు, కొవ్వూరు బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర మహోత్ముడు

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : తెలుగు భాషా సంస్కృతిని జాతి స్థాయిలో ఈనాటికీ చిరస్థాయిగా నిలిపిన ఆంధ్ర మహోత్ముడు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు అని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ వేగేసిన నరేంద్ర వర్మ రాజు అన్నారు. బుధవారం మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 27వ వర్ధంతి సందర్భంగా నియోజకవర్గంలోని మండలాలలో ఎన్టీ రామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద గల ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి పార్టీ శ్రేణులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో గల ఎన్టీఆర్ విగ్రహానికి నివాళు లర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. నందమూరి తారక రామారావు చూపిన మార్గం, చేసిన అభివృద్ధి పేద ప్రజల పట్ల ఆయనకున్న అంకుటిత ప్రేమ ఆదరాభిమానాలు ఈనాటికి నిలిచిపోయాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల, పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

యువగళం పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-నరసరావుపేట: తెలుగుదేశం జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టబోయే యువగళం పాదయాత్ర పోస్టర్‌ను టీడీపీ నాయకులు బుధవారం ఆవిష్కరించారు. నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా పార్టీ అధ్యక్షులు జి.వి ఆంజనేయులు సమక్షంలో పోస్టర్ విడుదల చేశారు. యువనేత లోకేష్ యువగళం పేరుతో 4000 కిలోమీటర్లు, 400 రోజులపాటు చేయబోయే పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. రాష్ట్రం బాగుపడాలంటే బాబు రావాలని, తెలుగుదేశం ప్రభుత్వం రావాలంటే అంతా కలిసికట్టుగా ఇదే ఉత్సాహంతో పని చేయాలని అరవింద బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ శాఖ చైర్మన్ దాసరి రాజా మాస్టారు, పట్టణ పార్టీ అధ్యక్షులు కడియాల రమేష్ ,తెలుగు యువత నాయకులు కుమ్మేత కోటి రెడ్డి, శాఖమురి మారుతి, పోనుగోటి శ్రీనివాస్ రావు, కూరపాటి హనుమంతరావు, నాగూర్, కొంగర రమేష్, తెలుగు యువత, టి.ఎన్.ఎస్.ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

పాదయాత్ర విజయవంతం కావాలని బైక్ ర్యాలీ

విశాలాంధ్ర-నరసరావుపేట: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టబోతున్న యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. టీడీపీ కార్యాలయం నుంచి ఆరంభమైన బైక్ ర్యాలీకి నియోజకవర్గం నలుమూలల నుంచి వేలాది మంది పసుపు సైన్యం తరలివచ్చారు. వైసీపీ అరాచకాలకు చరమగీతం పాడాలని ఈ సందర్భంగా డాక్టర్ అరవింద బాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

మెగా క్రికెట్ టోర్నమెంట్

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని నందనవనం గ్రామములో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ సంక్రాంతి పండగ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షులు కావేటి శేషయ్య మరియు చీకటి వెంకట సుబ్బయ్య, రామకృష్ణ, ఆకుపాటి శీను, ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంటులో మొదటి బహుమతి గెలుపొందిన వారికి కొప్పురంగమోహన్ ఆర్ఎంపి జనసేన నాయకులు చేతుల మీదుగా 20116రూపాయలు అందచేయడం జరిగింది. అలానే రెండవ బహుమతి గుడిపాటిపల్లి గ్రామానికి చెందిన టీంకు నందనవనం గ్రామ పార్టీ అధ్యక్షులు కావేరి శేషయ్య మరియు హనుమంతునిపాడు మండల కాపునాడు ఉపాధ్యక్షులు పెంచిక రామకృష్ణ చేతుల మీదుగా 15116 రూపాయలు బహుమతిగా అందచేయడం జరిగింది.అలానే మూడోవ బహుమతి గెలుపొందిన నందనవనం టీం సభ్యులకు పాపిరెడ్డిపల్లి మండల తెలుగుదేశం కార్యదర్శి చీకటి వెంకట సుబ్బయ్య 10116 రూపాయలు విరాళంగా వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, రఘునాథ కాశిరెడ్డి, మురహరి నరసయ్య, గాయం రామిరెడ్డి, కందుల వెంకట సుబ్బారెడ్డి, బాల నారాయణ యాదవ్, యలనాటి కోటయ్య,షేక్ జిలాని,కనకరాజు,నాగూరి కోటయ్య,మరియు నందనవనం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పీఆర్కేను కలిసిన మేరాజోత్ హనుమంతు నాయక్

విశాలాంధ్ర-మాచర్ల : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గిరిజన విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా 2వ సారి నియమితులైన మేరాజోత్ హనుమంత్ నాయక్ బుధవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా ఎమ్మెల్యే పీఆర్కేను పూలమాలలు దృశ్యాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా హనుమంత్ నాయక్ మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నన్ను రెండవ సారి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గిరిజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడుగా నియమించి నాపై పెట్టిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి గిరిజనుల అభివృద్ధి కోసం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం తన వంతు పాటుపడతానన్నారు. ఎమ్మెల్యే పీఆర్కే అండదండలతో 2024లో జరిగే ఎన్నికలలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.

పేదలకు మరిన్ని సేవలు చేసేందుకే డీజేఆర్ ట్రస్టు కృషి

- టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల జనార్ధన్

విశాలాంధ్ర-ఒంగోలు : పేద ప్రజలకు మరిన్ని సేవలు చేసేందుకే డిజెఆర్ ట్రస్టు ప్రారంభిస్తున్నట్లు టిడిపి ఒంగోలు ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధనరావు పేర్కొన్నారు.స్థానిక దామచర్ల జనార్ధన్ నివాసం నందు వారి చేతుల మీదగా డిజెఆర్ ట్రస్టును బుధవారం ప్రారంభించారు. దామచర్ల మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా మరింత పేద ప్రజలకు సేవ చేయుటకు, ఈ ట్రస్ట్ ద్వారా ముందుకు పోవటకు కొంత మంది ట్రస్టస్ గా ఏర్పడి ఏర్పాటు చేశామన్నారు. ట్రస్టీలుగా నిడమానూరి పావని, గోరంట్ల అనురాధ, మల్లినేని కోటేశ్వరరావు, షైక్ అరిఫ, బెజవాడ మురళి, కోటపురి చిరంజీవి, పెద్దిశెట్టి వరలక్ష్మి, జమ్మల హరికృష్ణ మరియు కుర్రా అయ్యప కలిసి ఏర్పాటు చేశారు.

దొంగ అరెస్ట్

విశాలాంధ్ర-మార్కాపురం : మార్కాపురం పట్టణం మరియు మండల పరిధిలో గత 15 రోజులుగా పోలీసులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తూ పలు దొంగతనాలకు పాల్పడిన వ్యక్తిని ఎట్టకేలకు మార్కాపురం పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పట్టణ పోలీసు స్టేషన్‌లో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ డాక్టర్ యమ్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఈ దొంగతనాలకు పాల్పడిన వ్యక్తి మార్కాపురం మండలం నికరంపల్లి గ్రామముకు చెందిన మినిగ పెద్ద యోగయ్యగా పోలీసులు గుర్తించినట్లు తెలిపారు. నిందితుడి నుండి సుమారు రూ.5 లక్షల సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ఎంపీటీసీకి నిధులు కేటాయించాలి

విశాలాంధ్ర-కర్లపాలెం : టీడీపీ ఎంపీటీసీకి కూడా నిధులు కేటాయించాలని నల్లమోతువారిపాలెం ఎంపీటీసీ సభ్యులు తాంద్ర సాంబశివరావు తెలిపారు. కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ యానం వనజ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీటీసీ తాంద్ర మాట్లాడుతూ మండలంలో ఉన్న అందరి ఎంపీటీసీ సభ్యులకు మండల పరిషత్ నుంచి నిధులు కేటాయించి కేవలం టీడీపీ నుంచి ఎన్నికైన యాజలి ఎంపీటీసీ సభ్యురాలకు ఏపూరి నవనీతంకు నిధులు కేటాయించకపోవడం శోచనీయమన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులను గౌరవించుకోవాలని తాంద్ర తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తెలిపినట్లుగా కులం చూడం, మతం చూడం, రాజకీయాలు చూడం రాజకీయాలు చేయమని విధానాన్ని కొంతమంది ప్రజాప్రతినిధులు అధికారులు పాటించకపోవడం సిగ్గుచేటు అన్నారు. యాజలిలో టీడీపీ తరపున ఎంపీటీసీగా ఎన్నికైన ఏపూరి నవనీతం కూడా నిధులు కేటాయించి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని ఆయన కోరారు. అదేవిధంగా కోఆప్షన్‌కి కేటాయించే నిధులలో ఆలోచించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పండబోయిన సుబ్బారావు, కాగిత బుల్లియ్య, షేక్ ఆసిఫ్, రాతంశెట్టి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

9 నెలల్లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనుడు...

విశాలాంధ్ర-బెల్లంకొండ : డబ్బుండి కులాధిపత్యం దౌర్జన్య కాండలకు ఎవరైతే చేస్తారో వారికి ప్రభుత్వం ఏర్పాటు చేయడం పరిపాలించడమే ఆనవాయితీగా ఉన్న సందర్భంలో తెలుగువారి కోసం తెలుగు ప్రజల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేసి తొమ్మిది నెలలోనే అధికారాన్ని చేపట్టిన ఘనుడు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నట చక్రవర్తి పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు అని పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు కొమ్మలపాటి శ్రీధర్ అన్నారు. ఎన్టీఆర్ 27వ వర్ధంతి పురస్కరించుకొని బెల్లంకొండ మండలం చంద్రాజుపాలెం గ్రామంలో భారీ కార్యక్రమాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముందుగా బెల్లంకొండ క్రాస్ రోడ్ నుంచి టూ వీలర్ ర్యాలీని భారీ ఎత్తున నిర్వహిస్తూ చంద్రాజుపాలెం చేరుకొని ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు సాంబశివరెడ్డి, పీ ఎస్‌కే మస్తాన్ షరీఫ్, లక్ష్మీనారాయణ, గంగారం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

శావల్యాపురం ...

విశాలాంధ్ర-శావల్యాపురం : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి బుధవారం మండల వ్యాప్తంగా నిర్వహించారు. మండలంలోని వేల్పూరు లైబ్రరీ సెంటర్‌లో గల నందమూరి తారక రామారావు విగ్రహానికి జెడ్పీటీసీ పారా హైమావతి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేల్పూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 2022 పదవ తరగతి పరిక్షలలో 10/10 సాధించినందుకు గాను శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ద్వారా రూ.10 వేల నగదును యలవర్తి స్రవంతికి జెడ్పీటీసీ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం పులిహోర, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఎగినాటి తిరుపతిరావు, బొల్లా పేరయ్య, దొడ్డా ఏడుకొండలు, పారా గోవిందరాజులు, బొల్లా శివప్రసాద్, సాదినేని కృష్ణమూర్తి, పూరేటి శ్రీకాంత్, బోయపాటి మహేష్, దొప్పలపూడి చిన అంజయ్య, యలవర్తి కృష్ణయ్య, పారా రామారావు, పారా గోపికృష్ణ, పావులూరి శ్రీనివాసరావు, మారాసు నాగేశ్వరరావు, చింతలపూడి కోటేశ్వరరావు, జుంజు యోహాను తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లి పట్టణం...

విశాలాంధ్ర-తాడేపల్లి : కీర్తిశేషులు నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి కార్యక్రమం తాడేపల్లి పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు ఆధ్వర్యంలో జరిగింది. ముందుగా టీడీపీ కార్యాలయంలో, అలాగే గణేష్ కళామందిరం వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ తాడేపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి దారా దాసు, ఉపాధ్యక్షులు సిహెచ్ శివుడు, మండవ గోపాలరావు, ఇట్టా పెంచలయ్య, ఇట్టా భాస్కర్, ఢిల్లీ రామారావు, కళ్ళం బాపిరెడ్డి, బెజ్జం రామకృష్ణ, కేటీవీ ప్రసాద్ కంభం సాయి చంద్, మేకా పుల్లా రెడ్డి, తాల్లూరి శ్రీను, హరినాథ్, గంధం సురేష్, కొండా, శ్యామ్, తమ్మిశెట్టి శ్రీను, కొర్రపాటి విజయ్, పీటర్ పాల్, గోలి సౌరి, కంచర్ల శివప్రసాద్, సింహ చలం, దుర్గారావు, అడపా నరేష్, నక్క నవీన్ రాజా, ఈశ్వరి, పద్మ, ఊర్మిల, వెంకటేశ్వరరావు, దర్శి హరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దుగ్గిరాలలో ..

విశాలాంధ్ర-దుగ్గిరాల : మండల కేంద్రమైన దుగ్గిరాలలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు 27 వర్ధంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. రైలుపేట బోసుబొమ్మ సెంటర్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా పంచాయతీ దుకాణాల వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి, సిటీ బస్టాండ్ సెంటరు వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షురాలు కేసంనేని అనిత, వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు, మండల నాయకులు తాళ్ల అశోక్ యాదవ్, ఎండి జలాలుద్దీన్, పినపాటి కరుణాకర్ రావు, కాకా బాబు,షేక్ బాషా, నూకతోటి రవి, వాసిరెడ్డి శ్రీనివాస్, పుతుంబాక సాయికృష్ణ, ప్రశంగి కొండలు, కాబోతు దేవదాస్, నక్క చిరంజీవి, శ్రీనివాసరావు, నందిపాటి జోగారావు, ఏమినేని కోటేశ్వరరావు, కేసంనేని వాసుబాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలో చేరిన పెదకూరపాడు వాసులు

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : పెదకూరపాడు నియోజకవర్గంలో వైసీపీ రోజురోజుకీ మరింత బలపడుతోంది. రాష్ట్రంలో సీఎం జగన్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలను ఆట్టుకుంటున్నాయి. పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధితో ఎంతోమంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్సీపీలో చేరుతున్నారు. పెదకూరపాడు ఫ్రెండ్స్ సర్కిల్ ఆటో యూనియన్‌కు చెందిన 15 కుటుంబాలు బుధవారం ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో వైఎస్సార్సీపీలో చేరారు. దీంతో వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరా మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాలకు అండగా ఉంటుందన్నారు.

గణతంత్ర దినోత్సవ నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు

ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : గణతంత్ర దినోత్సవ నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. ఈ వేడుకలు విజయవంతంగా నిర్వహించడానికి తీసుకో వలసిన చర్యలపై బుధవారం అన్ని శాఖల అధికారులతో కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వేడుకల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా ఇప్పటి నుంచే దృష్టి పెట్టాలని చెప్పారు. అతిథులను ఆహ్వా నించడంలో ప్రోటోకాల్ ఉల్లంఘించరాదని స్పష్టం చేశారు. సీటింగ్, స్టాల్స్ ఏర్పాటు విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. స్వాతంత్ర్య సమరయోధులను, వారి కుటుంబ సభ్యులను ఈ కార్యక్రమాలను వీక్షించేందుకు తీసుకువచ్చి అనంతరం వారిని ఇంటికి చేర్చడానికి ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ పథకాలు ఆయా శాఖలలో సాధించిన విజయాలను తెలియజేసేలా శకటాలను పూపొందించాలని చెప్పారు. పెరేడ్ గ్రౌండ్‌లో ప్రదర్శన అనంతరం శకటాలు నగరంలోను ప్రదర్శించేలా ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలలో జిల్లాలోని దూరప్రాంత విద్యార్థులు కూడా పాల్గొనేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం అభిషిక్త్ కిషోర్, అదనపు ఎస్పి నాగేశ్వరరావు, డీఆర్ఓ బి చిన ఓబులేసు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఆధార్ అప్‌డేషన్ కార్యక్రమాలు విజయవంతం చేయాలి

ఆధార్ అప్‌డేషన్ కోసం చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతమయ్యేలా చూడా లని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం ఆయన మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు. ఆయన మాట్లాడుతూ ఆధార్ వివరాలు అప్‌డేట్ చేసు కోవడానికి ఈ నెల 19,20, 21,23,24 తేదీలో క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందు బాటులో ఉండేలా ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం చేయాలని ఆయన ఆదేశించారు. సచివాలయాల ద్వారా సేవలు అందించడంలో రాష్ట్రంలోనే జిల్లా ప్రథమ స్థానంలో కొనసాగుతుందని చెప్పారు. ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. స్పందన అర్జీలను సకాలంలో పరిష్కరిం చాలని పునరుద్ఘాటించారు. ఉద్యోగ లందరూ ఫేస్ యాప్ ద్వారా హాజరు వేసేలా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరిగేలా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ చెప్పారు. చూడ చక్కని గ్రామాలు ఆవిష్కృతమయ్యేలా జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. జలజీవన్ మిషన్, పాఠశాలల్లో నాడు-నేడు పనులను వేగవంతం చేయాలని ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ శీనారెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ మర్దన్‌అలి, సీపీఓ వెంకటేశ్వర్లు, పంచాయితీరాజ్ ఎస్ఈ కొండయ్య, ఇరిగేషన్ ఎస్ఈ లక్ష్మారెడ్డి, మత్స్యశాఖ జెడి చంద్రశేఖర్‌రెడ్డి, మెప్మా పీడీ రవికుమార్, పరిశ్రమల శాఖ జీఎం మధు సూదన్‌రెడ్డి, పాల్గొన్నారు.